# జనవాహిణి




ప్రచురణ : తెలంగాణ | సంపుటి :8 , | సంచిక : 108 | సోమవారం 26 ఫిబ్రవరి 2023 | పేజీలు : 8 | వెల : 3/-

## రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రలో అఖిలేష్ యాదవ్




: కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పాల్గొన్నారు. ఇవాళ ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా నగరానికి రాహుల్ యాత్ర చేరుకోగా.. అఖిలేష్ యాదవ్ యాత్రలో పాల్గొన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్న కీలక ప్రతిపక్ష నేత అఖిలేష్ యాదవే కావడం గమనార్హం. ఇప్పటివరకు రాహుల్ యాత్రలో పాల్గొన్న ప్రతిపక్ష నేతలెవరూ అఖిలేష్ యాదవ్ స్థాయిలో లేరు. ఇటీవల పశ్చిమబెంగాల్ మీదుగా రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర సాగింది. అయితే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీఎంసీ అధ్యక్షురాలు మమతాబెనర్జీ యాత్రలో పాల్గొనలేదు.

కాగా, ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాల పంపకం విషయంలో సమాజ్‌వాది-కాంగ్రెస్ పార్టీల మధ్య కొద్ది రోజులపాటు కొనసాగిన ప్రతిష్ఠంభనకు ఇటీవలే తెరపడింది. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శ ప్రియాంకాగాంధీ సమాజ్‌వాది పార్టీ ఆఫర్ చేసిన 17 సీట్లకు అంగీకారం తెలుపడంతో ఆ ప్రతిష్ఠంభనకు ఫుల్‌స్టాప్ పడింది. ఈ క్రమంలో ఇవాళ రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రలో అఖిలేష్ యాదవ్ పాల్గొన్నారు.

## మోదీయే మళ్లీ ప్రధాని కావాలన్నది దేశంలో 65 శాతం మంది ఆకాంక్ష - అజిత్‌పవార్

నరేంద్రమోదీయే మూడోసారి కూడా ప్రధాని కావాలని దేశంలోని 65 శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ అజిత్ పవార్ అన్నారు. మహారాష్ట్రలోని సంకీర్ణ సర్కారు మోదీని మళ్లీ పీఎం చేసే దిశగా పనిచేస్తోందని ఆయన అన్నారు.

అజిత్ పవార్ సొంత నియోజకవర్గం బారామతిలో జరిగిన ఓ సభలో అజిత్ పవార్ ప్రసంగించారు. మీరంతా ఎల్లవేళలా నన్ను ఆశీర్వదిస్తున్నారని, మీ ఆశీర్వాదాలతోనే నేను ఇప్పుడు మీ ముందు ఉన్నానని ఆయన వ్యాఖ్యానించారు. మీ సాయంతోనే పుణె జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిని అయ్యానని చెప్పారు. దేశంలో 65 శాతానికి పైగా జనం నరేంద్రమోదీయే మళ్లీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని అజిత్‌పవార్ చెప్పారు. రాష్ట్రంలోని సంకీర్ణ సర్కారు.. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని 400కు పైగా స్థానాల్లో గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.



## రైతుల ఆందోళన..
### ఏడు జిల్లాల్లో ఇంటర్‌నెట్ బంద్..!

రైతుల ఆందోళన నేపథ్యంలో పంజాబ్‌లో ఏడు జిల్లాల్లో సోమవారం ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేయనున్నారు. ఈ మేరకు హోంమంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నెల 26 వరకు ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేయాలని ఆదేశించింది. తాజా ఉత్తర్వులతో 20 పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రభావితం కానున్నది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1985లోని సెక్షన్ 7 ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వును జారీ చేసింది.

అంతకుముందు, ముఖ్యమంత్రి భగవంత్ మాన్, రైతు సంఘాలు పంజాబ్‌లోని అనేక జిల్లాల్లో ఇంటర్నెట్ సేవల నిలిపివేత సమస్యలను లేవనెత్తారు. వెంటనే అమలులోకి వచ్చేలా సేవలను పునరుద్ధరించాలని భగవంత్ మన్ కేంద్రానికి లేఖ రాశారు. కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశంలోనే ఈ అంశాన్ని లేవనెత్తారు. పాటియాలా జిల్లాలోని శంభు, జుల్కాన్, పాసియన్, పాత్రన్, శుత్రానా, సమానా, ఘనౌర్, దేవిగర్, బల్భేరా పోలీస్ స్టేషన్‌తో పాటు పలు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో నెట్‌సేవల బంద్ కొనసాగనున్నది.

## నోటీసులు రద్దు చేయండి.. లేదంటే ఉపసంహరించుకోండి.. సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ

సీఆర్పీసీ సెక్షన్ 41 కింద జారీ చేసిన నోసులు రద్దయినా చేయాలని లేదంటే ఉపసంహరించుకోవాలని సీబీఐని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. ఈ మేరకు ఆమె ఆదివారం సీబీఐకి లేఖ %జ%రాశారు. ఒకవేళ నా నుం సీబీఐకి ఏవైనా ప్రశ్నలకు సమాధానం, సమాచారం కావాలనుకుంటే వర్చువల్ పద్ధతిలో హాజరయ్యేందుకు అందుబాటులో ఉంటానన్నారు. ముందే నిర్ణయించిన కార్యక్రమాలు ఉన్న రీత్యా ఈ నెల 26న విచారణకు హాజరుకావడం సాధ్యం కాదన్నారు.



సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు ఇవ్వడం సబబు కాదన్నారు.

2022 డిసెంబర్‌లో అప్పటి ఐవో ఇదే తరహా నోటీసును సెక్షన్ 160 కింద ఇచ్చారన్నారు. గతంలో జారీ చేసిన సెక్షన్ 160 నోటీసుకు ప్రస్తుత సెక్షన్ 41ఏ నోటీసు పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. సెక్షన్ 41ఏ కింద ఎందుకు, ఏ పరిస్థితుల్లో నోటీసులు ఇచ్చారో స్పష్టత లేదన్నారు. నోటీసు జారీ చేసిన సందర్భం కూడా ఆలోచింపజేస్తున్నదన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నోటీసులు జారీ చేయడం అనేక ప్రశ్నలకు తావునిస్తోందన్న కవిత.. నాకు ఎన్నికల ప్రచార బాధ్యతలు ఉన్నందున ఢిల్లీకి పిలవడం అనేది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా అవరోధం కలిగిస్తుందని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు బహిరంగ లేఖ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలైనా ఆర్టీసీ విలీనానికి సంబంధించి అపాయింట్‌మెంట్ డే ప్రకటించలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అపాయింటెడ్ డే అమలు చేయాలన్నారు. ప్రభుత్వంతో విలీనం చేస్తూ తక్షణం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు సర్వీసులతో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై భారం పడుతుందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు ఇవ్వాలన్నారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు కొనుగోలు చేయాలన్నారు. 2013 పీఆర్సీ బాండ్స్‌కు పేమెంట్ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని.. బాండ్స్‌కు అనుగుణంగా నగదు చెల్లింపులు చేయాలన్నారు.

## సొంత ఇలాకాలో నిక్కీ హేలీని ఓడించిన డొనాల్డ్ ట్రంప్

అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో డొనాల్డ్ ట్రంప్ దూసుకుపోతున్నారు. దక్షిణ కరోలినా రిపబ్లికన్ ప్రైమరీలో ఘన విజాయం సాధించారు. ట్రంప్ హవా ధాటికి సొంత రాష్ట్రంలో నిక్కీ హేలీకి ఓటమి తప్పలేదు. మాజీ అధ్యక్షుడికి 63 శాతం ఓట్లు రాగా హేలీకి 36.8 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆయన ఇప్పటికే న్యూ హాంప్ షైర్, నెవడా, ఐయోవా, వర్జిన్ ఐలాండ్స్‌లో విజయం సాధించారు.

రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష పదవి అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న భారత సంతతికి చెందిన హేలీ గతంలో రెండుసార్లు సౌత్ కరోలినా గవర్నర్‌గా పనిచేశారు. తన కంచుకోటలోనే ఓడిపోవడంతో.. అధ్యక్ష పదవి పోటీకి ట్రంప్ అభ్యర్థిత్వం ఖాయమైపోయినట్లేనని ప్రచారం జరుగుతున్నది. నిక్కీ హేలీ పార్టీ అధ్యక్ష పదవి అభ్యర్థిత్వానికి పోటీ నుంచి తప్పుకోవాలని ట్రంప్ వర్గం డిమాండ్ చేస్తున్నది. అయితే తాను రేసు నుంచి తప్పుకునేది లేదని ఆమె ప్రకటించారు. మార్చి 5న జరిగే పలు స్టేట్ ప్రైమరీ ఎన్నికల్లో పోటీలో ఉంటానని స్పష్టం చేశారు.



## తెలంగాణలో 6 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన బీజేపీ..



భారతీయ జనతా పార్టీ తెలంగాణలో ఆరు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ప్రస్తుతం ఉన్న నలుగురు సిట్టింగ్ ఎంపీల్లో ముగ్గురికి మళ్లీ సీట్లు ఖరారయ్యాయి. మరో సిట్టింగ్ ఎంపీ సోయం బాపూరావు పేరును బీజేపీ అధిష్ఠానం తొలి జాబితాలో ప్రకటించలేదు. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాలకుగాను 6 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన బీజేపీ మరో 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

ప్రస్తుతం ప్రకటించిన ఆరుగురు అభ్యర్థుల్లో కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ ముగ్గురికి మళ్లీ వారి సిట్టింగ్ స్థానాలనే బీజేపీ హైకమాండ్ కేటాయించింది. కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నుంచి, బండి సంజయ్ కరీంనగర్ నుంచి, ధర్మపురి అరవింద్ నిజామాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీలుగా బరిలో దిగనున్నారు. వారితోపాటు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేవెళ్ల నుంచి, డాక్టర్ వెంకటేశ్వరరావు ఖమ్మం నుంచి, బూర నర్సయ్య గౌడ్ భువనగిరి నుంచి బీజేపీ అభ్యర్థులుగా ఖరారయ్యారు.

కాగా, తెలంగాణలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో 16 స్థానాలు గెలువాలని బీజేపీ ప్రయత్నిస్తున్నది. అందులో భాగంగా గెలుపుగుర్రాలకే టికెట్‌లు ఇవ్వాలని నిర్ణయించింది. ఆ మేరకు ఇవాళ ఆరుగురు అభ్యర్థులతో తొలి జాబితాను వెల్లడించింది. వీరితోపాటు ఆదిలాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావుకు, మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణకు, మల్కాజ్‌గిరి నుంచి ఈటల రాజేందర్‌కు ఎంపీ టికెట్‌లు ఇవ్వాలని బీజేపీ నిర్ణయించినట్లు సమాచారం. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నుంచి పోటీచేసి ఓడిపోయిన రఘునందనరావుకు కూడా మెదక్ ఎంపీ టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది.

## మేడారం జాతరపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్..

మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ప్రశాంతంగా ముగిసింది. గద్దెలపై కొలువుదీరిన తల్లులను లక్షలాది మంది భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం సాయంత్రంతో జాతర ముగిసింది. మళ్లీ రెండేళ్లకు జాతరకు మళ్లొస్తం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు తిరుగు ప్రయాణమయ్యారు. జాతరపై టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ట్వీట్ చేశారు. లక్షలాది మంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని.. మొక్కులు సమర్పించుకున్నారని తెలిపారు. బస్సుల్లో తిరిగి క్షేమంగా తమ సొంతూళ్లకు చేరుకున్నారన్నారు.

మేడారం జన జాతరకు వచ్చే భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ కుటుంబానికి అభినందనలు తెలిపారు. అతి తక్కువ సమయంలోనే మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి.. భక్తులకు అసౌకర్యం కలిగించకుండా అధికారులు చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీమ్‌ను జాతరలో సిబ్బంది విజయవంతంగా అమలు చేశారన్నారు.

## మళ్లీ విజృంభిస్తున్న మీజిల్స్..!
### ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు చిన్నారులు..!

గత రెండు దశాబ్దాలుగా భారత్‌లో మీజిల్స్ గణనీయంగా తగ్గుముఖం పట్టింది. తాజాగా మళ్లీ కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల మధ్యప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో మీజిల్ కేసులు పెరిగాయి. మైహార్ జిల్లాలో మీజిల్స్‌లో ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు మంది పిల్లలు మీజిల్స్‌తో బాధపడుతున్నారు. పెరుగుతున్న కేసుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. 2022లో భారత్‌లో సుమారు 11 లక్షల మంది చిన్నారులకు మీజిల్స్ వ్యాక్సిన్ మొదటి డోసు అందలేదని పేర్కొంది. కరోనా మహమ్మారి నేపథ్యంలో టీకాల పంపిణీ కార్యక్రమం కొనసాగకపోవడంతో పిల్లల్లో ఇన్ఫెక్షన్‌కు కారణమైందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.



# మండల పదవికి వర్తించిన రూల్ మున్సిపాలిటీ కి వర్తించదా...?

నియోజకవర్గంలో నూతన సమన్వయకర్త కు తలనొప్పిగా మారిన పదవుల పంపకాలు....? మున్సిపల్ చైర్మన్ పదవి కోసం మెజార్టీ కౌన్సిలర్లను సమన్వయం చేసే పనిలో నిమగ్నమైన మహిళ కౌన్సిలర్... చైర్మన్ పదవి లో నాకు భాగం ఉంది నాకు ఇప్పించండి అంటూ నూతన సమన్వయకర్త దగ్గర పంచాయితీ పెట్టేందుకు సిద్ధం...?సమన్వయకర్త పెట్టే ఆత్మీయ సమ్మేళనాలకు దూరంగా ఉంటున్న మహిళా కౌన్సిలర్... మున్సిపల్ చైర్మన్ పదవి విషయంలో నూతన సమన్వయకర్త అడుగులు తన సామాజిక వర్గం వైపా....? లేక పోతే ఇంకో బలమైన వర్గం వైపా...? ఎలా వేస్తారో వేచి చూడాల్సిందే.




# బిఆర్ఎస్ భవితవ్యం...?
# బిజెపి తో కుదిరేనా దోస్తీ....!

బిఆర్ఎస్ ఫ్యూచర్ ఏంటన్నది ఇపుడు ఆ పార్టీ నాయకులను వేధిస్తున్న ప్రశ్న.....అసలు బిఆర్ఎస్ పార్టీ అనేది వుంటుందా....వుంటే గత వైభవం మళ్ళీ వస్తుందా....ముందే ఇళ్ళు సర్ధుకోవటం తెలివైన పనా...అన్న ఆలోచనల మధ్య పార్టీ క్యాడర్ లో ఆందోళనలకు తెరతీస్తుంది. ఇప్పటికిప్పుడు పార్టీ మారుదామా...అంటే మరో రెండు నెలలలో పార్లమెంట్ ఎన్నికలు వుండటం ...ఆ ఎన్నికలలో బిఆర్ఎస్ పెర్ఫార్మెన్స్ ని బట్టి భవిష్యత్ నిర్ణయాలను తీసుకుందామనే ఆలోచన కారణంగా క్యాడర్ లో సందిగ్ధత కనిపిస్తుంది. పార్లమెంట్ లో బిఆర్ఎస్ పెర్ఫార్మెన్స్ ఆశాజనకంగా లేక పోతే ఆ పార్టీ నుండి ఇతర పార్టీలకు వలసలు ఉహాకందని రీతిలో వుండనున్నాయనేది కాదనలేం. ఇప్పటికే బిఆర్ఎస్ నేతలు.... ఎంఎల్ఏ లు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు.

ఏకంగా కొన్ని జిల్లాపరిషత్ చైర్మన్ లే పార్టీని వీడు తున్నారు. జిహెచ్ఎంసి మాజీ మెయర్ ప్రస్తుత డిప్యూటి మెయర్ లు కాంగ్రెస్ లో చేరారు. ఓ బిఆర్ఎస్ ఎంపి సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా స్థానిక సంస్థల లో బారీగా బిఆర్ఎస్ ను వీడుతున్నారు. బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికలలో బోల్తా కొడితే ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకం కావచ్చు. గులాబీ బాస్ కేసీఆర్ కు పార్టీనుండి వలసలను ఆపటం శక్తికి మించిన పనే. ఐదేళ్ళ వరకు అధికారంలో లేక... కనీసం లోక్ సభ లోను గౌరవ ప్రదమైన స్థానాలు గెలుచుకోలేని పరిస్థితి ఎదురైతే ఆ పార్టీలో వుండటానికి నాయకులు ప్రజాప్రతినిధులు ఇష్టపడరనేది ఇప్పుడున్న పరిస్థితుల్లో తేటతెల్లం. పార్టీని క్యాడర్ ని కాపాడుకోవాలంటే కేసీఆర్ ముందున్న కింకర్తవ్యం లోక్ సభ ఎన్నికలలో బిజెపితో జత కట్టటమె.

### బిజెపి తో లంకె కుదిరేనా...!


బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ లో ఓటమి పాలైనా 39 ఎంఎల్ఏ సీట్లను గెలుచుకుని ప్రధాన ప్రతిపక్షంగా వుంది. అయినా ఆ పార్టీ క్యాడర్ లో అపనమ్మకం కనిపిస్తుంది. వచ్చే ఐదేళ్ళవరకు పార్టీ మనుగడపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకే పార్టీ క్యాడర్ ఇతర మార్గాలు ఎంచుకోవటంలో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. పార్టీ మనుగడపై క్యాడర్ లో భ్రమలు పోవాలంటే పార్లమెంట్ ఎన్నికలలో మెజార్టీ సీట్లను గెలవాలి. కాని ఇప్పుడున్న పరిస్థితుల్లో బిఆర్ఎస్ కు కష్టమైన పనే. పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్ బిజెపి ల మధ్యనే నువ్వా నేనా అన్నట్లు పోరు కనిపిస్తుంది. 2018 బిఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బారీ విజయం సాధించినా ఆ తర్వాత ఆరు నెలలకు జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో 17 ఎంపి సీట్లలో 9 మాత్రమె గెలుచుకోగలిగింది. ఇప్పుడు అధికారం లేదు....లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్ వర్సెస్ బిజెపి గా పోరు కొనసాగనుండటంతో బిఆర్ఎస్ కు ఇప్పుడున్న స్థానాలను నిలుపుకోవటం అటుంచి కనీసం అందులో సగం గెలిచినా ఉరటనే.కాని బిఆర్ఎస్ లో స్థానికంగా వున్న క్యాడర్ ఇతర పార్టీలలోకి వెళ్ళటం... కాంగ్రెస్ పై ప్రజలలో పాజిటివ్ కోణం తో బిఆర్ఎస్ కు ఒకటి రెండు ఎంపి లు గెలవటం అనుమానమే.

అందుకే బిజెపితో దోస్తి కుదుర్చుకుని కలిసి పార్లమెంట్ కు పోటీ చేయాలని ప్రయత్నాలు చేస్తుంది. ఇందుకోసం మెజార్టీ సీట్లు బిజెపి కి ఇవ్వటానికి కూడా బిఆర్... సిద్ధపడుతుందనేది ముఖ్యమంత్రి రేవ... రెడ్డి మాటలను తెలు...



బిఆర్ఎస్ కు ఇంతకన్నా మరో అప్షన్ లేదనే చెప్పాలి. కేంద్రంలో మరోసారి బిజెపి అధికారంలోకి రాబోతుందనే ప్రచారం.... ఆ పార్టీతో అలయెన్స్ కుదిరితే కమలం అధికారంలోకి వస్తే కేంద్రంలో బిఆర్ఎస్ కు మంత్రి చాన్స్ దక్కితే తెలంగాణ లో పార్టీని పటిష్ట పరుచుకోవచ్చుని... ఉపశమనం పొందొచ్చునేది....క్యాడర్ ని నిలవరించొచ్చునేది....కేసీఆర్ ఆలోచన. బిజెపి మాత్రం బిఆర్ఎస్ తో కలవటానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టు కనిపించటం లేదు. కేంద్రంలోని అధినాయకత్వం కేసీఆర్ తో అలయెన్స్ కు కొంత సానుకూలతతో కనిపించినా తెలంగాణ బిజెపి నాయకులు అడ్డుకట్ట వేసినట్లు సమాచారం. కమలం కేంద్ర నాయకత్వం ఉహించిన మెర

...గాణలో లేదని ఆ ...ష్టం ఎక్కువ



వి బి ఆర్
సీనియర్ జర్నలిస్టు, అనలిస్ట్

# మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె లో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి డెబ్భై ఐదవ జన్మదినం సందర్భంగా మాజీ సర్పంచ్ మొలుగురి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను మహిళల సమక్షంలో జరుపుకోవడం జరిగినది ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మలుగూరి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి శాసనసభ్యునిగా పది సంవత్సరాలు అలుపెరుగకుండా అభివృద్ధి చేసిన ఘనత దాసరి మనోహర్ రెడ్డి కి దక్కింది, నిరంతరం ప్రజాసేవకు అంకితమై పనిచేసే నాయకుడిగా దాసరి మనోహర్ రెడ్డి ఎప్పుడు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలుగా ఉండాలని గ్రామ ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు..



# ప్రమాదవశాత్తు యువకుడి మృతి

సామల ప్రశాంత్ (25) అనే యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన మొగుళ్లపల్లి మండలంలోని బద్దంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సామల ప్రశాంత్ గత కొంతకాలంగా కండ నరాల బలహీనతల వలన తన కాళ్లు, చేతులు సరిగా పనిచేయలేకపోతున్నాయని, కానీ ఆదివారం ఉదయం సుమారు 10: 45 నిమిషాలకు తన ఇంటి వద్ద ఉన్న నల్ల నీళ్లు పట్టడానికి టబ్ దగ్గరికి వెళ్లి..ప్రమాదవశాత్తు టబ్ లోని నీటిలో పడి చనిపోయాడని, మృతుడి తల్లి సామల వనమాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ తెలిపారు.



మొదటిపేజీ తరువాయి

# మళ్లీ విజృంభిస్తున్న మీజిల్స్..!
# ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు చిన్నారులు..!

### హెచ్చరించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ..

మీజిల్స్ అంటువ్యాధని.. ఒకరి నుంచి ఒకరికి సులువుగా వ్యాపించే ప్రమాదం ఉందని.. ఈ క్రమంలో జాగ్రత్తగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. 2023 నవంబర్ ప్రపంచ ఆరోగ్య సంస్థ భారత్‌తో సహా పలు దేశాల్లో మీజిల్స్ ప్రమాదంపై హెచ్చరికలు చేసింది. టీకాలు, విచారణ చర్యలు తీసుకోవడం మీజిల్స్ రేటు గణనీయంగా తగ్గింది. ఆగస్టు 2023 నివేదిక ప్రకారం.. భారత్‌లో 2017-2021 మధ్య మీజిల్స్ కేసులు 62శాతం వరకు తగ్గాయి. ఆ తర్వాత టీకాలు వేయకపోవడంతో మరోసారి ప్రభావం పెరిగింది. మీజిల్స్ ఓ అంటువ్యాధి. పారామిక్సోవిరిడే కుటుంబానికి చెందిన వైరస్‌తో ఈ వ్యాధి సోకుతుంది. చిన్న పిల్లల్లో తీవ్రమైన కేసుల్లో ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుంది. మీజిల్స్ ఇన్ఫెక్షన్ కారణంగా చర్మంపై ఎరుపుగా మారి దద్దుర్లు వస్తాయి. దీని ప్రభావం ముఖం, చెవుల వెనుక భాగంగా ఎక్కు కనిపిస్తింది. శరీరంలోని ఇతర భాగాలకు సైతం వ్యాపిస్తుంది.

### లక్షణాలు ఎలా ఉంటాయంటే..?

ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే దద్దుర్లతో పాటు, కొంతమంది పిల్లల్లో జ్వరం, పొడి దగ్గు, ముక్కు కారడం, గొంతు నొప్పి, కండ్లకలక తదితర సమస్యలు సైతం మీజిల్స్ సోకిన వారిలో కనిపిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సినేషన్ రేటు పెరిగినప్పటికీ.. ఏటా రెండు లక్షల కంటే ఎక్కువ మంది పిల్లలు ఇప్పటికీ మీజిల్స్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నట్లుగా పలు నివేదికలు పేర్కొంటున్నాయి. వైరస్ సోకిన పది నుంచి 14 రోజుల తర్వాత మీజిల్స్ లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు. జ్వరం, పొడిదగ్గు, ముక్కుకారడం, గొంతు నొప్పి, కళ్లల్లో వాపు, బుగ్గల లోపల పొర ఎర్రబడడం తదితర అనేక రకాల సమస్యలు వస్తాయి. దాంతో పిల్లలు ఆహారాన్ని తీసుకోవడంలోనూ ఇబ్బంది ఎదురవుతుంది. తీవ్రమైన పరిస్థితుల్లో ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### ఈ టీకాలు వేయించాలి..

ప్రజలందరూ జాగ్రత్తగా ఉండడం చాలా ముఖ్యమని.. మీజిల్స్ దద్దుర్లు దాదాపు ఏడు రోజుల వరకు ఉంటాయి. టీకాలు వేయని పిల్లలు అంటువ్యాధి తీవ్రమైన రూపాన్ని అభివృద్ధి చేసే ప్రమాదం ఉంది. మీజిల్స్ టీకా భవిష్యత్తులో ఈ తీవ్రమైన వ్యాధి, దాంతో కలిగే తీవ్రత నుంచి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. చికెన్‌పాక్స్ (వరిసెల్లా) వ్యాక్సిన్, మీజిల్స్ మంప్స్ రుబెల్లా (%వీవీ=ఎ%) టీకా సహాయంతో పిల్లలను మీజిల్స్ నుంచి రక్షించవచ్చు. పిల్లలు 12 నుంచి 15 నెలల మధ్య, 4 నుంచి 6 సంవత్సరాల మధ్య బడుల్లో చేరే ముందు ఎంఎంఆర్ టీకాను వేయించాలి. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా వ్యాక్సిన్‌లో అంతరం మళ్లీ దేశంలో ఈ సంక్రమణ ప్రమాదాన్ని పెంచింది.

# సీఎం రేవంత్ అప్పుడేమో అందరికీ 200 యూనిట్ల ఫ్రీ కరెంటు అన్నాడు.. ఇప్పుడు కొందరికే అంటున్నాడు : కేటీఆర్

అప్పుడేమో అందరికీ 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఇస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా అచ్చంపేటలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మరి కొద్ది రోజులు భరిస్తామని.. తర్వాత వాళ్లు ఇటుకలతోని కొడితే తాము రాళ్లతోనే కొడతామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతడని ముందే చెప్పి ఉంటే కాంగ్రెస్‌కి 30 సీట్లు కూడా రాకపోవునన్నారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎవరూ అనుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లెక్క మాట్లాడడం లేదని.. లంకె బిందెల దొంగ లెక్క మాట్లాడుతున్నాడన్నారు.

### రేవంత్‌రెడ్డి పాత బుద్ధులు బయటకొస్తున్నయ్..

లంకె బిందెల కోసం దొంగలు అర్ధరాత్రి తిరుగుతారని.. కానీ సచివాలయంలో రాజకీయ నాయకులు తిరుగరన్నారు. లంకె బిందెలు వెతికే రేవంత్ రెడ్డి పాత బుద్దులు మళ్లీ బయటకి వస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు కోసం మొహాలు చూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కరెంటు కోతలు, తాగునీటి గోసలు ప్రారంభమయ్యాయన్నారు. ఇదే మార్పు అంటే అని ప్రశ్నించారు. మిషన్ భగీరథను నిర్వహించే తెలివి కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే అధికారంలోకి వస్తామని అనుకోలేదని.. అందుకే అడ్డగోలుగా హామీలు ఇచ్చారని.. అందరికీ అన్ని ఇస్తామన్నారు. అప్పుడేమో అందరికీ అన్ని ఇప్పుడేమో కొందరికి మాత్రమే కొన్ని ఇస్తామంటున్నారన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారన్నారు. ఆడబిడ్డలకి రూ.2,500 ప్రతినెలా ఇస్తామన్నారని.. ఇంట్లో అవ్వతాతలకు ఇద్దరికీ రూ. 4వేల చొప్పున ఇస్తామని చెప్పారని.. ఎలక్షన్ కమిషన్ లెక్క ప్రకారం.. ఒకటి కాదు రెండు కాదు 1.67 లక్షల మంది ఆడబిడ్డలున్నారన్నారు.

### రూ.500కే సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్నారు..

వాళ్లందరి నెలకు రూ.2,500 ఎప్పుడిస్తారని ఎదురుచూస్తున్నారన్నారు. రూ.500 సిలిండర్ అన్నాడని.. 1.24కోట్ల గ్యాస్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయని.. వాళ్లంతా సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.

200 యూనిట్లు ఫ్రీ అని అప్పుడేమో అందరికీ అన్ని ఇస్తా అన్నాడని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని మండిపడ్డారు. వందరోజుల పాటు ప్రభుత్వానికి అవకాశం ఇద్దాం అనుకున్నామని.. శ్రీకృష్ణుడు శిశుపాలుడి 100 తప్పులు లెక్కపెట్టినట్లు ఆగుదామనుకున్నాం కానీ.. కానీ తొలి అసెంబ్లీ సమావేశంలోనే బీఆర్ఎస్ పార్టీపై, తమపై, పార్టీ అధినేతపై అడ్డగోలుగా విమర్శలు చేశారన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి పదవులు ఆశించకుండా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ కోసం సంవత్సరాల పాటు కష్టపడి పని చేశారన్నారు. వారందరికీ భవిష్యత్తు పైన భరోసా ఉంది నమ్మకం ఉన్నదన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలను ఒక్క సంవత్సరం కాపాడుకుంటే ఆ కార్యకర్తలే నాయకులను కాపాడుకుంటారన్నారు.

### తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆరే..

మొదటిపేజీ తరువాయి


వచ్చిపోయే ముఖ్యమంత్రులు ఎంతమంది ఉన్నా.. తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్ ఒక్కరేనన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చరిత్రను ఎవరు చెరిపేయలేరన్నారు. మోదీ హవా లేదని.. ఏం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డికి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వని ప్రధాని మోదీ గురించి మనమెందుకు ఆలోచించాలన్నారు. కృష్ణానదిపై ఉన్న నీళ్లన్నింటిని కేఆర్ఎంబీకి అప్పజెప్పి, ఢిల్లీ వాళ్ల చేతిలో పెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. నల్లగొండలో పార్టీ మీటింగ్ పెడితే దెబ్బకు అసెంబ్లీలో తీర్మానం పెట్టి కేఆర్ఎంబీకి ఇయ్యలేనని తీర్మానం పెట్టిండన్నారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలకు దెబ్బకొడుతున్నాయని ఆరోపించారు. అందుకే ఏ రోజు అయినా ఈ గులాబీ జెండా ఉంటేనే తెలంగాణ ప్రయోజనాలు గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాపాడబడతాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీ సాధించి పూర్వవైభవాన్ని సాధించుకుందామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారును వంద కిలోమీటర్ల స్పీడ్‌తో నడిపిద్దామన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని మళ్లీ గెలిపిస్తారన్న విశ్వాసం మాకు ఉన్నదన్నారు.

# నోటీసులు రద్దు చేయండి.. లేదంటే ఉపసంహరించుకోండి.. సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ

ఇది నా ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. సీబీఐ చేస్తున్న ఆరోపణల్లో నా పాత్ర లేదని.. పైగా కేసుకోర్టులో పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. ఈడీ నోటీసులు జారీ చేయగా తాను సుప్రీం కోర్టును ఆశ్రయించానని తెలిపారు. ఆ కేసు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్నందున.. తనను విచారణకు పిలవబోమని అదనపు సొలిసిటర్ జనరల్ సుప్రీం కోర్టుకు హామీ ఇచ్చారని ప్రస్తావించారు. సుప్రీంకోర్టులో హామీ సీబీఐకి కూడా కూడా వర్తిస్తుందని.. గతంలోనూ సీబీఐ బృందం హైదరాబాద్‌లోని తన నివాసానికి వచ్చినప్పుడు విచారణకు సహకరించానని తెలిపారు. నియమ నిబంధనలను కట్టుబడి ఉండే దేశ పౌరురాలిగా సీబీఐ దర్యాప్తునకు ఎప్పుడైనా తప్పకుండా సహకరిస్తానన్నారు.

కానీ, 15 నెలల విరామం తర్వాత ఇప్పుడు పిలవడం, సెక్షన్ల మార్పు అనేక అనుమానాలకు తావిస్తుందంటూ అనుమానం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తమ పార్టీ కొన్ని బాధ్యతలు అప్పగించిందని.. రానున్న ఆరు వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం, సమావేశాల షెడ్యూల్ ఖరారైందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రానున్న 6 వారాల పాటు పార్టీ సమావేశాల్లో పాల్గొంటానన్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 26వ తేదీన విచారణకు హాజరుకాలేనని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జారీ చేసిన నోటీసులను నిలిపివేతకు పరిశీలించాలని కోరారు.


# ముదిరాజ్ ముద్దు బిడ్డకు ఘన స్వాగతం



జన వాహిని న్యూస్ (ప్రతినిధి) ఫిబ్రవరి 25

మహబూబ్నగర్ జిల్లా లోఈరోజు గౌరవనీయులు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్న  మహబూబ్నగర్ కు వచ్చిన సందర్భంగా శాలువా బకెట్ సన్మానించడం జరిగింది అలాగే ముదిరాజ్ ముద్దుబిడ్డ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారు ఈరోజు మహబూబ్నగర్ వచ్చినందుకు శ్రీహరి అన్నాను కూడా సన్మానించడం జరిగింది త్వరలో ముదిరాజ్ కులంలో నూతన వరవడిని చూస్తారు త్వరలో ముదిరాజ్ కులం నుంచి మంత్రి హెూదాలో చూడబోతున్నాం అందుకే అడ్వాన్స్ కంగ్రాట్యులేషన్స్ చెప్పడం జరిగింది .మిత్రుడు జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ రవీందర్ ని సాధారణంగా కలవడం జరిగింది అలాగే హైకోర్టు న్యాయవాది డివిల్ పాండు అన్నగారిని కూడా సన్మానించడం జరిగింది పాల్గొన్నవారు. ఎంపీ వెంకటేష్ ముదిరాజ్ అన్నగారు తదితరులు ముదిరాజ్ బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది ఇట్లు మీ పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ముదిరాజ్ బిడ్డలు పాల్గొన్నారు.

# శ్రీ చిత్తారమ్మ తల్లి జాతరలో పాల్గొన్న జడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్



పటాన్చెరు ఫిబ్రవరి 25 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)ు

బీజిన్నారం మండల పరిధిలోని సోలక్ పల్లి గ్రామంలో  శ్రీ చిత్తారమ్మ తల్లి జాతరకు సంగారెడ్డి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్  కుంచాల ప్రభాకర్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ స్వాతి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ లు శివరాజ్,ఆంజనేయులు, కృష్ణ గౌడ్, వర్మ రెడ్డి, పరమారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్ర భారీ ఎత్తున విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు

## -జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



పటాన్చెరు ఫిబ్రవరి 25 (జన వాహిని ప్రతినిధి శ్రీనివాస్)

సంగారెడ్డి జిల్లా లోని పటాన్చెరు నియోజకవర్గం మరియు సంగారెడ్డి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులకు నియోజకవర్గం నాయకులకు మండల్ నాయకులకు బూత్ నాయకులకు శక్తి కేంద్ర ఇంచార్జి లకు కార్యకర్తలకు అభిమానులకు విజయ సంకల్ప యాత్ర భారీ ఎత్తు న విజయవంతం చేసినందుకు  సంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# కేంద్ర మంత్రికి పుష్పగుచ్చం అందజేసిన ఏపీ ఎ జిఎం కే వెంకటేశ్వర్లు



కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ మత్స్య, పశు సంవర్ధక శాఖ మాత్యులు లి పర్షోత్తమ్ ఖోడాభాయ్ రూపాలాలి  ఆదివారము స్థానిక రామగిరి అతిథి గృహమునకు విచ్చేసిన సందర్భంగా ఏ.పీ.ఏ జీ.ఎం  కే.వెంకటేశ్వర్లు, ఇంచార్జీ ఆర్జీ-3 జీ.ఎం శ్రీ ఎన్. రాధాకృష్ణ లు  వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు.  వారితోపాటు ఎస్ ఓ టు జి. ఎం. జీ. రఘుపతి, ఏ.సి. పి రమేష్ గౌడ్, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ. లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టు ల కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం చేయాలని వినతి పత్రం అందజేత

## -కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు ఫిబ్రవరి 25( జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

జిన్నారం మండల పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలోని జర్నలిస్ట్ కాలనీలో విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం కాలనీవాసులు పటాన్ చెరు నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్  దృష్టికి తీసుకురాగా సంబం ధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జిన్నారం మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ

# రామకృష్ణ విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 25. జనవాహిణి న్యూస్.

సంజీవ్ నగర్ శ్రీ రామకృష్ణ విద్యాలయం 1978 ఎస్.ఎస్.సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆహ్లాదకర స్నేహ వాతావరణంలో కోలాహలంగా జరిగింది. 46 సంవత్సరాల తర్వాత ఆ బ్యాచ్ విద్యార్థులు డాక్టర్ రవి కృష్ణ,గెలివి రామకృష్ణ,పాణ్యం ప్రభాకర్ రెడ్డి,కృష్ణమూర్తి,ఇసనకర్ర సత్యనారాయణ,లగిశెట్టి సురేష్ తదితరుల నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సమావేశమై ఆ బ్యాచ్ కి చెందిన దివంగత మిత్రులు 24 మంది చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి,కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. తదుపరి సంజీవనగర్ రామాలయం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠాలు బోధించిన పాఠశాల కరస్పాండెంట్ నివర్తి మోహన్ కుమార్,నరసింహ ారావు,మల్లికార్జునుడు,శ్రీరాములు, ఆంజనేయులు,రామసుబ్బా ఒడ్డి,చంద్రశేఖర్,శివరామయ్య,రామ్మూర్తి,సుబ్బరాయుడు ఆశీర్వాదమ్మ గురువులకు ఆత్మీయ సాంప్రదాయ సత్కారం అందజేసి పాద నమస్కారం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా క్లాస్మేట్స్ రమాదేవి,భ్రమరాంబ,డి.వి .లక్ష్మి,సుధామణి,నాగలక్ష్మి పద్మావతి,పుష్పలత,శశికళ తదితరులకు సాంప్రదాయ మహిళా సత్కారం అందజేశారు. ఆత్మీయ సమ్మేళనం లో పలు ప్రాంతాల నుండి వచ్చిన  చిన్ననాటి మిత్రులు పాఠశాల మధుర స్మృతులను మననం చేసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు నిర్వహించడం ద్వారా చదువులు చెప్పిన గురువులకు కృతజ్ఞతా పూర్వక సత్కారాలు చేయడమే కాకుండా మిత్రులందరి  మధ్య స్నేహ సృద్భావ వాతావరణం పెంపొందడానికి,పరస్పరం అవసరాలలో ఒకరికొకరు సహకారం అందించుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి సహకారం అందించడానికి ఉపకరిస్తుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ నివర్తి మోహన్ కుమార్ మాట్లాడుతూ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులు వివిధ బ్యాచులకు చెందిన ఎంతోమంది రాష్ట్రంలో,దేశంలో,ప్రపంచంలో వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తున్నారని అన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు నిర్వహించి గురువులను సత్కరించడం సత్సంప్రదాయమని,మిత్రుల మధ్య స్నేహ వాతావరణం మరింత మెరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాలలో ఉన్న ఈ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు బొజ్జ మురళీధరేంద్ర రెడ్డి,బొజ్జ మహేశ్వర్ రెడ్డి,ఉమామహేశ్వరరావు,చాటకొండ సత్యం,పాండురంగయ్య,శివకుమార్,మల్లయ్య లతో పాటు అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్వచర్లలో బాలుడు పై కుక్కల దాడి

## - తీవ్ర గాయాలతో ఆస్పత్రికి బాబును తరలింపు






పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) రామగిరి మండలంలోని కాల్వ చర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని కృష్ణానగర్ లో మూడు సంవత్సరములు ఉన్న యేసు అను బాలుడు పాతబస్తీకి చెందిన కాటమోక్షిత్ గౌడ్ కొలిపక సాన్విక పై కుక్కల శర్య విహారం తీవ్ర గాయాలతో బాధపడుతున్న బాలుని గోదావరిఖని ఆసుపత్రి తరలింపు... అక్కడినుండి ఎమర్జెన్సీ గా  గోదావరిఖని నుండి కరీంనగర్ కు హాస్పిటల్కుతరలించారు.

# యాగంటి రెడ్డి ఆర్థిక సహకారంతో వీల్ చైర్ పంపిణీ

బనగానపల్లె. ఫిబ్రవరి 25. జనవాహిణి న్యూస్.

బనగానపల్లె పట్టణంలోని కొండపేట వీధి నందు పింజరపేట కు చెందిన ఖాజా హుస్సేన్ కి కిడ్నీలు చెడిపోవడంతో నడవలేని పరిస్థితిలో ఉన్న ఖాజా హుస్సేన్ కి వీల్ చైర్ అందించాలని పూల అల్తాఫ్ దోనపాటి యాగంటి రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వెంటనే ఆయన స్పందించి ఖాజా హుస్సేన్ కుటుంబ సభ్యులకు వీల్ చైర్ను అందించడం జరిగింది. ఈ మేరకు ఖాజా హుస్సేన్ కుటుంబ సభ్యులు దోనపాటి యాగంటి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దొనపాటి యాగంటి రెడ్డి మాట్లాడుతూ మా స్నేహితుడు అల్తాఫ్ ఖాజా హుస్సేన్ సమస్యను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే వారి ఆర్థిక స్థితిగతులను గుర్తించి ఈరోజు ఖాజా హుస్సేన్ కుటుంబ సభ్యులకు నా సహాయంగా వీల్ చైర్ ను అందించడం జరిగిందని అలాగే ఇంకా ఎవరైనా వికలాంగులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వారికి కూడా యధావిధిగానే ట్రై సైకిల్లు,  వీల్ చైర్ అందజేస్తామని అన్నారు.



# 329 సర్వేనెంబర్ ప్లాట్లను వెంటనే కేటాయించాలి

## – జిల్లా మాజీ వైఎస్ఆర్సిపి రాష్ట్ర దళిత నాయకులు డప్పు రాజు



పటాన్చెరు ఫిబ్రవరి 25 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం చిట్కుల్ గ్రామంలోని 329 సర్వే నెంబర్లు గత 20 సంవత్సరాల కిందట డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ వచ్చి అక్కడ ఇనాగ్రేషన్ చేయడం జరిగింది అప్పటినుండి నన్ను గెలిపించండి ప్లాట్లు ఇస్తా నన్ను గెలిపించండి ప్లాట్లు ఇస్తా అంటూ ప్రజలను మభ్యపెడుతూ అధికారాలు చేపట్టి ఇప్పటివరకు ఆ ప్లాట్లను ఎవరు కూడా పట్టించుకున్న పానాపాపన పోలేదు ఏ నాయకుడు అధికారంలో ఉంటే ఆ అధికారులు ప్రజల మభ్యపెడుతూ ఉన్నారు గవర్నమెంట్ ప్లాట్లను ప్రభుత్వం వారు పేద ప్రజలకై దళితుల కోసం చిట్కుల్ గ్రామస్తులకు ప్రభుత్వ గురుకులబాలికల పాఠశాల కోసం పేద ప్రజల కోసం చిట్కుల్ గ్రామస్తులు వారి యొక్క స్థలాలను గవర్నమెంట్ వారు తీసుకోవడం జరిగింది జరిగింది దానికి అనుగుణంగా ప్రభుత్వం వారు మిగతా ప్రభుత్వ స్థలంలో గ్రామస్తులకు ప్లాట్లు కేటాయించాలని నిర్ణయించుకొని దానిలో 518 ప్లాట్లు చేయడం జరిగింది. ఆ ప్లాట్ లో కొన్ని అవకతవకలు జరగడంతో ఆ ప్లాట్లను నిలిపివేశారు అర్హులైన గ్రామస్తులకు కాకుండా ఇతరులకు ఇచ్చారనే వాగ్వాదంతో ఆ ప్లాట్లు ఆగిపోయాయి కొందరికి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది ఇంకా గ్రామస్తులకు ఇస్తామని చెబుతూ ఇప్పటివరకు ఏ నాయకులు ఇవ్వడం లేదు ఎలక్షన్లో రాగానే మేము చేస్తాం మేము చేస్తాం అన్నమే తప్ప ప్లాట్లు రానివారికి ఇవ్వడం లేదు కనుక ప్రభుత్వ అధికారులు మరియు కలెక్టర్ ఎమ్మార్వో స్పందించి గ్రామస్తులకు అందరికీ ప్లాట్లు వచ్చే విధంగా చూడాలని ఈ యొక్క సమస్యలను తీరిస్తే అందరూ ఇల్లు కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నారు కొందరికి ఇచ్చి కొందరికి ఇవ్వకపోవడం తో మిగతావారు చాలా బాధపడుతున్నారు కావున ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని అందరికీ చిట్కుల్ గ్రామస్తులు అందరికీ న్యాయం చేసి ప్లాట్లు కేటాయించాలని కోరుతూ లేకపోతే గ్రామస్తులు కలిసి ధర్నా కార్యక్రమాలు చేపడతారని తెలుపుతూ మీ డప్పు రాజు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర దళిత విభాగం నాయకులు తెలపడం జరిగింది

# విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి రూపాల పర్షోత్తమ్



పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్,) తెలంగాణ రాష్ట్రంలో విజయ సంకల్ప యాత్రలో భాగంగా రామగిరి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మత్స, పశు సంవర్ధక శాఖ మంత్రి రూపాల పర్షోత్తమ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మత్స్యకారులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్ బకాయిలు మత్స్యకారులు తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా ఎదగడం కోసం కొత్త స్కీములు అమలు చేస్తామని జమ్మూ కాశ్మీర్ కు విముక్తి కలిగించింది నరేంద్ర మోడీభారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలైంది కానీ జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ వల్ల అక్కడ కాలేదు భారతదేశంలో రెండు చట్టాలు విభజించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఏ ప్రధాని కూడా చేయని సాహసం నరేంద్ర మోడీ చేసి జమ్మూ కాశ్మీర్ కూడా విముక్తి కలిగించాడు అని అన్నారు 370 ఆర్టికల్ వల్ల అక్కడ ఎస్సీ ఎస్టీలకు ఓ బిసి వాళ్లకు రిజర్వేషన్లు కలగలేదని దానివల్ల నష్టపోయింది చాలా పేద కుటుంబాలని నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత భారతదేశంలో ఒకే చట్టం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కింది అని చెప్పారు ఆ తర్వాత ఏ గ్రామానికి వెళ్ళినా కూడా తెలంగాణ ప్రాంతంలో కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోటే గ్రామాలు అభివృద్ధి చెందాయని రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని అన్నారు దేశంలో ఎక్కడికి వెళ్లినా గ్రామాలు అభివృద్ధి చెందినా అంటే కేంద్ర నిధుల తోటి అని అలాగే దేశంలో రోడ్లు బాగుపడ్డాయి అంటే కేంద్ర నిధులే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఒకే చట్టం ఒకే రకమైన అభివృద్ధి నరేంద్ర మోడీ గారి లక్ష్యం రామ మందిరం మీద అనేకమైన ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు అయోధ్యలో బాల రామ మందిరాన్ని నిర్మించి ప్రారంభించిన ఘనత నరేంద్ర మోడీది అన్నారు దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశామని తెలంగాణలో జరగబోయే 17 పార్లమెంట్ స్థానాల ఎన్నికలలో బిజెపి ఎంపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించలని కోరుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తుందని మంత్రి వెల్లడించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల. సునీల్ రెడ్డి, రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు మొల్మూరి. శ్రీనివాస్, రామగుండం జడ్పిటిసి కందుల. సంధ్యారాణి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి: పొలసాని తిరుపతిరావు



జన వాహిని న్యూస్ :

శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఈనెల 29న భూపాలపల్లి నియోజక వర్గం లో జరిగే విజయ సంకల్పయాత్ర గురించి సన్నాక సమావేశం శాయంపేట మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొలసాని తిరుపతిరావు గారు హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్రను గూర్చి వివరించి, అదేవిధంగా శాయంపేట మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. మరియు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కార్యకర్తలు అందరూ కష్టపడి సైనికుల గా పనిచేసి నరేంద్ర మోడీ గారిని మూడోసారి ప్రధాని చేయాలని భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకొని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండలం అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మోత్కూరి సత్యనారాయణ, కిసాన్ మోర్చా శాయంపేట మండల అధ్యక్షులు చిట్టి రెడ్డి మల్లారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కోమటి రాజశేఖర్, కదరి చంద్రమౌళి, తిరుపతి సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో కంచి పీఠాధిపతులు.





మహానంది. ఫిబ్రవరి 25. జనవాహిణి న్యూస్.

నంద్యాల జిల్లా మహానంది క్షేత్రానికి ఆదివారం కంచి పీఠాధిపతుల శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు చేరుకున్నారు. పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి రాక సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి,వేదపండితులు,అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. మహానంది క్షేత్రంలో శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారు సాయంత్రం ఆరు గంటలకు భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణ చేశారు. అనంతరం అందరికి దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు,అర్చకులు,మార్కెట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం మున్సిపల్ లో ఐ ఎన్ టి యు సి కార్యాలయం ప్రారంభోత్సవం



పటాన్చెరు ఫిబ్రవరి 25 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

ఈరోజు బొల్లారం పట్టణంలో ఐ ఎన్ టి యు సి కార్యాలయం ప్రారంభించడం జరిగింది పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు శివ సాయి జట్లిగ్ మాట్లాడుతూ కార్మికులు ఉద్యోగులు ఎవరికి ఏ కష్టం వచ్చిన వారి కోసం ఐ ఎన్ టి యు సి అండగా నిలిచి వారి సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు మరియు ఈ కార్యక్రమంలో ముఖ్య అతథులుగా జిల్లా అధ్యక్షులు నర్సింహ రెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రన్ మరియు సంతోష్ లాయర్ లక్ష్మణ్ లాయర్ కిరణ్ లాయర్ తిరుపతి గౌస్ కేసిపి మరియు నరేష్ అర్టెక్స్ కంపెనీ నాయకులు తోసిబా కంపెనీ నాయకులు మరియు ఐ ఎన్ టి యు సి అభిమానులు మహిళ కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది

# జిన్నారం మండల బిజెపి పార్టీ ఏకగ్రీవంగా మండల కమిటీ ఏర్పాటు

### ౦-బిజెపి మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి



పటాన్చెరు ఫిబ్రవరి 25 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ఈరోజుజిన్నారం బిజెపి మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు పాల్గొని ఏకగ్రీవంగా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది సభ్యులు ఉపాధ్యక్షులు కమ్మరి కృష్ణ ఇరాగౌని రాజు గౌడు పూడూరు సుధాకర్ అరికెల సంతోష్ కుమార్ ప్రధాన కార్యదర్శులు వెంకిరి గారి వెంకటేష్ ముదిరాజ్ రాజు ముదిరాజ్ కార్యదర్శులు సీతా రాజ్ యాదవ్ నక్కేర్తి పద్మారావు ముదిరాజ్ కురుపల్లి నరసింహ పరిపూర్ లక్ష్మణ్ మద్దూరి మహేష్ కార్యదర్శి చాకలి వెంకటేష్ కోశాధికారి ఎల్లన్న గారి ఎల్లేష్ యువ మోర్చా కట్ట లక్ష్మి మహిళా మోర్చా భవాని శ్రీనివాస్ కిసాన్ మోర్చా బండి వెంకటేష్ ఎస్సీ మోర్చా అగ్గరం శంకర్ ముదిరాజ్ బీసీ మోర్చా ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు దోమడుగు రమేష్ మాజీ మండల అధ్యక్షులు వి రాజిరెడ్డి కొండరాజు భార్గవ్ ఆదిత్య వినోద్ నాగరాజు సంతోష్ మహేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# సినిమా వార్తలు

## పుట్టిన రోజున బంగారు కేకు కోసిన బాలీవుడ్ బ్యూటీ..

బాలీవుడ్ నటి ఊర్వశి రౌతెలా మరోసారి వార్తల్లో నిలిచింది. ఆదివారం 30వ పుట్టిన రోజు వేడుక చేసుకున్న ఆమె వెరైటీగా బంగారు కేకు కోసింది. అవును.. ఆ కేకు తయారీలో స్వచ్ఛమైన 24 క్యారట్ల బంగారం ఉపయోగించారు. ఇంతకు ఆ కేకు ఖరీదు ఎంతో తెలుసా..? అక్షరాల 3 కోట్ల రూపాయలు. ఊర్వశి బర్త్ డే సందర్భంగా ర్యాపర్ యోయో హనీ సింగ్ ఆ కేకును తెప్పించాడు. 'ప్రపంచవ్యాప్తంగా సూపర్ స్టార్ అయిన ఆమెకు రాజ మర్యాదలు చేయాల్సిందే. అందుకనే రూ. 3 కోట్ల విలువైన కేకు ఆమెతో కోయించాను. పూర్తిగా బంగారంతో తయారు చేసిన కేకును తీసుకొచ్చాను' అని హనీ సింగ్ తెలిపాడు. తన బర్త్ డే సెలబ్రేషన్ ఫొటోలను ఊర్వశి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఎర్రని డ్రెస్‌లో ఊర్వశి కేకు కట్ చేస్తున్న ఫొటోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి.

మోడల్, నటి అయిన ఊర్వశి బాలీవుడ్ క్రేజీ హీరోయిన్లలో ఒకరు. హేట్ స్టోరీ 4, గ్రేట్ గ్రాండ్ మస్తీ వంటి సినిమాలతో హిందీలో పాపులర్ అయిన అమె.. మెగాస్టార్ చిరంజీవి(%జష్త్రఱతీఖఱయివవజఱ%) నటించిన వాల్తేర్ 'వీరయ్య సినిమా'లో ఐటెం సాంగ్స్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించింది. అనంతరం రామ్ హీరోగా నటించిన స్కంద(%ూఝఖఅఝ%) సినిమాలోనూ మెరిసింది.




## ప్రాణాలకు తెగించి ఆ సీన్స్ చేశాను



కియారా అద్వానీ అద్భుత సౌందర్యరాశి. దానికి తగ్గట్టే సున్నితమైన పాత్రలు చేస్తూ దేశవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నది కియారా. ప్రస్తుతం ఆమె కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను చేసే పనిలో ఉన్నది ఈ అందాలభామ. వివరాల్లోకెళ్తే.. ప్రస్తుతం ఆమె నటిస్తున్న చిత్రాల్లో ప్రతిష్టాత్మక చిత్రంగా 'డాన్3'ని చెప్పుకోవాలి. 'డాన్' ఫ్రాంచైజ్‌లో ఇప్పుడు కియారా కూడా భాగమయ్యారు. ప్రియాంక చోప్రా బాధ్యతను ఈసారికి కియారా తీసుకున్నారని చెప్పొచ్చు. ఇందులో కథానాయకుడిగా రణ్‌బీర్‌సింగ్ నటిస్తున్న విషయం తెలిసిందే.

వచ్చే ఏడాది ఈ చిత్రం విడుదల కానుంది. ఇదిలావుంటే రీసెంట్‌గా ఈ సినిమాలోని తన పాత్ర గురించి మీడియాతో మాట్లాడింది కియారా. 'నా కెరీర్‌లో ప్రత్యేకమైన సినిమా 'డాన్ 3'. తొలిసారి ఈ సినిమాకోసం యాక్షన్ సీన్స్‌లో నటించాను. ఈ కేరక్టర్‌కోసం యాక్షన్ కొరియోగ్రాఫర్ దగ్గరకెళ్లి ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నాను. ప్రాణాలకు తెగించి ఆ సీన్స్‌లో నటించాను. ఇంకా చేయాల్సిన సీన్స్ చాలా ఉన్నాయి. ఇందులో నా పాత్ర పేరు రోమా. ఈ పాత్రలో కొత్త కియారాను చూస్తారు. థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి ఈ సినిమా చూడాలని ఉంది' అని ఆనందం వ్యక్తం చేసింది కియారా అద్వానీ.



## అత్తారింట్లో తొలిసారి హల్వా ప్రిపేర్ చేసిన కొత్త పెళ్లికూతురు రకుల్ ప్రీత్ సింగ్

టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ జాకీ భగ్నానీ వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. ఈనెల 22న గోవా లోని ఐటీసీ గ్రాండ్ రిసార్ట్‌లో అతి కొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. వివాహం అనంతరం రకుల్ అత్తారింట్లో అడుగుపెట్టింది. ఈ సందర్భంగా సంప్రదాయం ప్రకారం మెట్టినింట్లో తొలిసారి హల్వా తయారు చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను రకుల్ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది. ప్రస్తుతం ఆ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇది చూసిన నెటిజన్లు ఫిదా అవుతున్నారు. 'ఇవే గృహిణి లక్షణాలు..', 'సూపర్..' అంటూ కామెంట్లు పెడుతున్నారు.

కాగా, ఉత్తర భారతదేశంలో పెళ్లైన రెండో రోజు కొత్త కోడలు ఇంట్లో స్వీట్ తయారు చేయాల్సి ఉంటుంది. సంప్రదాయం ప్రకారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని 'చౌకా చర్దానా' అని పిలుస్తారు. ఇందులో భాగంగా కొత్త పెళ్లి కూతురు తొలిసారి అత్తారింట్లో ఏదో ఓ స్వీట్ తయారు చేయాల్సి ఉంటుంది. హల్వా, ఖీర్ వంటి వంటకాన్ని తయారు చేసి అత్తింటి వారికి రుచి చూపిస్తారు. ఈ సంప్రదాయంలో భాగంగానే రకుల్ సూజీ కా హల్వా తయారు చేసింది.

రకుల్ జాకీ భగ్నానీ వివాహం ఈ నెల 22వ తేదీన గోవా లోని ఐటీసీ గ్రాండ్ రిసార్ట్‌లో ఘనంగా జరిగింది. పంజాబీ ఆనంద్ కరాజ్, సింధీ సంప్రదాయాల ప్రకారం ఈ జంట పెళ్లి జరిగింది. ఈ వేడుకకు శిల్పాశెట్టి, ఆయుష్మాన్ ఖురానా, అర్జున్ కపూర్, డేవిడ్ ధావన్‌తో పాటు పలువురు సెలబ్రెటీలు హాజరయ్యారు. ఈ పెళ్లికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను నూతన జంట ఇప్పటికే సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి.

ఇక రకుల్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం హిందీలో మేరీ పత్నీ కా రీమేక్‌లో నటిస్తోంది. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు తమిళంలో తెరకెక్కుతున్న ఇండియన్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తోంది. రకుల్ తెలుగులో చివరగా 2021లో వచ్చిన కొండపొలం చిత్రంలో కనిపించింది.



